మనం
అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా
మంగళవారం - 20 - అక్టోబర్ - 2026 : పేజీలు 8

## చెడుపై మంచి విజయానికి ప్రతీక విజయదశమి..!



❍ జిల్లా ప్రజల జీవితాల్లో విజయాలు, సుఖసంతోషాలు వెల్లివిరియాలి

❍ జిల్లా ప్రజలకు కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ దసరా శుభాకాంక్షలు

**పుట్టపర్తి, అక్టోబర్ 19 మనంన్యూస్ :** విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీ సత్యసాయి జిల్లా ప్రజలందరికీ జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ హృదయపూర్వక దసరా శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే విజయదశమి ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త ఆశలు, ఉత్సాహం, విజయాలను నింపాలని ఆకాంక్షించారు.శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఆశీస్సులతో జిల్లా ప్రజలందరూ

మిగతా 2లో

# అనంతపురం మేయర్ పీఠం ఎవరికి?

- ✦ ముగిసిన నామినేషన్ల పర్వం...రసవత్తరంగా కార్పొరేషన్ ఎన్నికల సమరం!
- ✦ వైఎస్ఆర్సిపి, ఓటమి మధ్య హోరాహోరీ పోరు!
- ✦ అధికార కూటమి, వైయస్సార్సీపి వ్యూహాలు... ఉత్కంఠ రేపుతున్న మేయర్ బరి!
- ✦ హోరాహోరీగా మేయర్ పీఠం పోరు,, బిసి అభ్యర్థుల మధ్య అసలు సిసలైన ఫైట్
- ✦ రసవత్తరంగా మున్సిపల్ రాజకీయం : రమేష్ గౌడ్ ,,,అజేష్ బాబు..గెలుపు ఎవరిది?

### అనంతపురం మున్సిపాలిటీ బీసీ వర్గాల పోరు: గెలుపు ఎవరిది?




**అనంతపురం, అక్టోబర్ 19 మనం బ్యూరో :** ఆంధ్రప్రదేశ్‌లో మునుపెన్నడూ లేని విధంగా ఉత్కంఠ రేపుతున్న స్థానిక సమరంలో అనంతపురం నగరపాలక సంస్థ (ఏఎంసి) ఎన్నికలు అత్యంత ప్రతిష్ఠాత్మకంగా మారాయి. రాష్ట్రంలోనే అత్యంత కీలకమైన కార్పొరేషన్ పీఠాన్ని దక్కించుకోవడానికి ప్రధాన రాజకీయ పార్టీలు సర్వశక్తులూ ఒడ్డుతున్నాయి. నామినేషన్ల పర్వం ముగియడంతో అనంతపురంలో రాజకీయసమీకరణాలు వేగంగా మారుతున్నాయి.అనంతపురం మేయర్ స్థానండివిజన్లబరిలోనిలిచిన ప్రధాన అభ్యర్థులు, వారి పార్టీల బలాబలాలు, బయోడేటా ఆధారంగా ప్రత్యేక విశ్లేషణ క్రింద చూడవచ్చు: 1. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ (వైస్సార్సీపీ ) మేయర్ అభ్యర్థి విశ్లేషణ అభ్యర్థి పేరు: చిట్లూరు రమేష్ గౌడ్ సామాజిక వర్గం: బీసీ (గౌడ వర్గం) బ్రీఫ్ బయోడేటా ట రాజకీయ నేపథ్యం: అనంతపురం నగరపాలక సంస్థ మేయర్ పీఠాన్ని బీసీ జనరల్‌కు కేటాయించడంతో వైఎస్సార్‌సీపీ హైకమాండ్ స్థానిక నేతల ఏకాభిప్రాయంతో చిట్లూరు రమేష్ గౌడ్‌ను బరిలోకి దించింది. ఆయనకు స్థానికంగా బలమైన ప్రజాసంబంధాలు, సుదీర్ఘ రాజకీయ/సామాజిక సేవా అనుభవం ఉన్నాయి. పార్టీ పట్ల విధేయత కలిగిన నాయకుడిగా గుర్తింపు పొందారు.

వైసీపీ బలాలు: స్థానిక కేడర్ పటిష్టత: నగరంలో పార్టీకి మొదటి నుంచి బలమైన ద్వితీయ శ్రేణి నాయకత్వం మరియు క్యాడర్ ఉంది.సామాజిక సమీకరణాలు: బీసీ వర్గానికి చెందిన అభ్యర్థి కావడంతో ఆ వర్గపు ఓట్లు గంపగుత్తగా పడే అవకాశం ఉంది. గత ప్రభుత్వ హయాంలో చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్తున్నారు. డివిజన్ల వారీగా కూడా నామినేషన్ల ప్రక్రియలో వైఎస్సార్‌సీపీ గట్టి పోటీ ఇస్తోంది. 2. కూటమి ( ఎన్డీఏ - బీజేపీ / టీడీపీ / జ ఎస్ పి ) మేయర్ అభ్యర్థి విశ్లేషణ అభ్యర్థి పేరు: కోట్ల అజేష్ బాబు (అజేష్ యాదవ్) సామాజిక వర్గం: బీసీ (యాదవ వర్గం) బ్రీఫ్ బయోడేటా మరియు రాజకీయ నేపథ్యం: కూటమి పొత్తులో భాగంగా అనంతపురం మేయర్ స్థానం భారతీయ జనతా పార్టీ (బీజేపీ ) ఖాతాలోకి వెళ్ళింది. బీజేపీ యువ మోర్చా రాష్ట్ర జనరల్ సెక్రటరీగా పనిచేస్తున్న కోట్ల అజేష్ బాబును ఎన్డీయే కూటమి అధికారిక మేయర్ అభ్యర్థిగా ప్రకటించింది. యువ నాయకుడిగా, చురుకైన వక్తగా నగరంలో మంచి గుర్తింపుఉంది. ఆయన నామినేషన్ సందర్భంగా కూటమి పార్టీలన్నీ కలిసి భారీ ప్రదర్శన నిర్వహించాయి.కూటమి బలాలు: ప్రభుత్వ అనుకూలత: రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి (టీడీపీ , జన సేన , బీజేపీ ) ప్రభుత్వం ఉండటం వల్ల నగర అభివృద్ధి వేగంగా జరుగుతుందనే ప్రచారం బలపడింది.మూడు పార్టీల కూటమి ఓటు బ్యాంక్: టీడీపీ, జనసేన, బీజేపీల సంయుక్త క్యాడర్ బలం అజేష్ యాదవ్ విజయం కోసం

మిగతా 2లో

### కూటమి అరాచక పాలన పట్ల విసుగు చెందిన ప్రజలు...

## గెలుపు పగ్గాలు వైసీపీకే ఇస్తారు

- ▪ కూటమి నేతల్లోలో ఓటమి భయం
- ▪ ప్రశాంతతకు నిలయమైన అనంతపురంలో గత రెండున్నర సంవత్సరాలుగా దౌర్జన్యాలు, దోపిడీలు
- ▪ పోలీస్, రెవిన్యూ వ్యవస్థలను గుప్పెట్లో పెట్టుకుని సామాన్యుల ఆస్తులపై కన్ను
- ▪ రేషన్ బియ్యంను బ్లాక్ మార్కెట్‌లో అమ్ముకుంటున్న ఎమ్మెల్యే అనుచరులు
- ▪ కూటమి అరాచక పాలన పట్ల విసుగు చెందిన ప్రజలు
- ▪ అనంతపురంలో ఏ డివిజన్‌కు వెళ్లినా వైయస్సార్ సీపీ అభ్యర్థులకు బ్రహ్మరథం
- ▪ వైయస్సార్‌సీపీ మేయర్ అభ్యర్థి సి.రమేష్ గౌడ్‌తో పాటు, 62 మంది కార్పొరేటర్లను గెలిపించాలనే దృఢ నిశ్చయంతో నగర ప్రజలు
- ▪ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి
- ▪ నవోదయ కాలనీ టీడీపీ బూత్ కన్వీనర్ గాయత్రితో పాటు పలుకుటుంబాలు వైయస్సార్ సీపీలో చేరిక




**అనంతపురం, కలెక్టరేట్ అక్టోబర్19 మనంన్యూస్ :** రాష్ట్ర వ్యాప్తంగా జరుగనున్న మున్సిపల్, స్థానిక ఎన్నికల్లో ఓడిపోతామనే ఓటమి భయంతో కూటమి నేతలు ఎక్కడ చూసినా వైయస్సార్ సీపీ అభ్యర్థులపై దాడులు, దౌర్జన్యాలు చేస్తున్నారని పార్టీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి విమర్శించారు. సోమవారం అనంతపురం నగరంలోని నవోదయ కాలనీ టీడీపీ బూత్ కన్వీనర్ గాయత్రి తో పాటు 27,29 డివిజన్ లకు చెందిన పలు కుటుంబాలు ట్రేడ్ యూనియన్‌జిల్లాఅధ్యక్షులు ఓబిరెడ్డి ఆధ్వర్యంలో వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీజిల్లా అధ్యక్షులు అనంత వెంకట రామిరెడ్డి, మేయర్ అభ్యర్థి సి.రమేష్ గౌడ్‌ల సమక్షంలో వైయస్సార్ సీపీ లోకి చేరారు. ఈ సందర్భంగా అనంత వెంకట రామిరెడ్డి మాట్లాడుతూ.. ప్రశాంతతకు నిలయమైన అనంతపురంలో గత రెండున్నర సంవత్సరాలుగా దౌర్జన్యాలు, దోపిడీలు ఎక్కువై పోయాయన్నారు. రెవెన్యూ, పోలీస్ వ్యవస్థలను అడ్డు పెట్టుకుని సామాన్యుల ఆస్తులకు రక్షణ లేకుండా

మిగతా 2లో

## గార్లదిన్నె అభివృద్ధికి రూ.40 కోట్లతో పనులు

### స్థానిక ఎన్నికల్లో కూటమికి మద్దతివ్వాలి: ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ



**గార్లదిన్నె, అక్టోబర్ 19 మనంన్యూస్:** గార్లదిన్నె మండల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, సుమారు రూ.40 కోట్లతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు ప్రజలు మద్దతు ఇవ్వాలని కోరారు.గార్లదిన్నె మండలం కల్లూరు ఆర్ఎస్‌లోని ఎంఎస్ ఫంక్షన్ హాల్‌లో ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ, ఏడీసీసీ బ్యాంక్ చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి, ద్విసభ్య కమిటీ సభ్యుడు ఆలం నరసానాయుడు అధ్యక్షతన స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు,రానున్నఎన్నికల్లో అనుసరించాల్సిన కార్యాచరణపై చర్చించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేస్తున్నట్లు తెలిపారు. గార్లదిన్నె మండలంలో సీసీ, బీటీ రహదారుల నిర్మాణం, ఎం.పి.ఆర్. డ్యామ్ గేట్ల మరమ్మతులు, హెచ్ఎల్‌సీ సాగునీటి పనులు, తాగునీటి సరఫరా, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదలతో పాటు విద్యా సంస్థలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు వివరించారు.

అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యం...రైతులకు ఆర్థిక భరోసా, మహిళలకు సంక్షేమ పథకాలు, విద్యార్థులకు విద్యా సహాయం, పేద కుటుంబాలకు సామాజిక భద్రత, అర్హులకు పింఛన్లు అందేలా కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా నాయకులు, కార్యకర్తలు క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి కృషి చేయడంతో పాటు ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యమని తెలిపారు. గ్రామాల సమగ్ర అభివృద్ధికి ప్రజల సహకారం అవసరమని పేర్కొన్నారు.ఎన్నికలకు సమాయత్తం కావాలి...రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో

మిగతా 2లో

## కూడేరు జడ్పిటిసి అభ్యర్థిగా మురళికి గ్రీన్ సిగ్నల్..



**కూడేరు అక్టోబర్ 19 (మనంన్యూస్):** ఉరవకొండ నియోజకవర్గం కూడేరు మండలం కూడేరు జడ్పిటిసి అభ్యర్థిగా తెలుగుదేశం ఎన్డీఏ కూటిమి పార్టీ అభ్యర్థిగా గ్రీన్ సిగ్నల్ తెలుగు దేశం పార్టీ అధిష్టానం నుంచి గ్రీన్ సిగ్నల్ లభించినట్లు ఎన్డీఏ కూటిమినాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ కు, తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు పూల నాగరాజుకు, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరికి బిజెపి జనసేన జిల్లా నాయకులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు..

## చెడుపై మంచి విజయానికి ప్రతీక విజయదశమి..!

ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని కోరుకున్నారు. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి పండుగను ఆనందోత్సాహాల మధ్య, శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని విజ్ఞప్తి చేశారు.జిల్లా సమగ్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పాలనా యంత్రాంగం నిరంతరం కృషి చేస్తోందని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజల భాగస్వామ్యం, సహకారంతో శ్రీ సత్యసాయి జిల్లాను అభివృద్ధి పథంలో మరింత ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని తెలిపారు. విజయదశమి ప్రతి ఇంటా సిరిసంపదలు, ప్రతి కుటుంబంలో ఆనందం నింపాలని ఆకాంక్షించారు

## గార్లదిన్నె అభివృద్ధికి రూ.40 కోట్లతో పనులు

ఉంచుకుని టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.ఈ సమావేశంలో అంతపురం బీసీ సెల్ పార్లమెంట్ అధ్యక్షుడు ఆవుల కృష్ణయ్య , మండల కన్వీనర్ పాండు, గేట్ కృష్ణారెడ్డి మాజీ జెడ్పీటీసీ గాండ్ల విశాలాక్షి, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అనంతపురం మేయర్ పీఠం ఎవరికి?

క్షేత్రస్థాయిలో ఐక్యంగా పనిచేస్తోంది. నగరంలో కూటమి తరఫున కార్పొరేటర్ డివిజన్ స్థానాలకు అత్యధిక సంఖ్యలో (టీడీపీ ఆధ్వర్యంలో భారీగా) నామినేషన్లు దాఖలు కావడం కూటమి ఉత్సాహానికి నిదర్శనంగా నిలుస్తోంది. ఎన్నికల సరళి విశ్లేషణ... ఉత్కంఠభరిత పోరు: అనంతపురం కార్పొరేషన్‌లో మొత్తం 62 డివిజన్లు ఉండగా, మేయర్ పీఠం కోసం అధికార కూటమి మరియు ప్రధాన ప్రతిపక్షం హోరాహోరీ తలపడుతున్నాయి.బీసీ సెంటిమెంట్: ప్రధాన పార్టీలైన వైఎస్సార్‌సీపీ (చిట్లూరు రమేష్ గౌడ్ – గౌడ) మరియు కూటమి (కోట్ల అజేష్ బాబు – యాదవ్) ఇద్దరూ కూడా బీసీ వర్గాలకే చెందిన యువ/ప్రముఖ నాయకులను బరిలో నిలపడంతో బీసీ ఓట్ల చీలిక ఎలా ఉంటుందనేది ఆసక్తికరంగా మారింది. స్థానిక అంశాల ప్రభావం: నగరంలో తాగునీరు, డ్రైనేజీ వ్యవస్థ, రోడ్ల అభివృద్ధి వంటి స్థానిక సమస్యలే ఈ ఎన్నికల్లో ప్రధాన అజెండాగా మారాయి. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి అభివృద్ధి మంత్రం జపిస్తుండగా, వైఎస్సార్‌సీపీ స్థానిక కేడర్ బలమే నమ్ముకుని ప్రచారంలో దూసుకెళ్తోంది.మొత్తానికి, అనంతపురం నగరపాలక సంస్థ పీఠాన్ని కైవసం చేసుకోవడానికి రెండు వైపుల నుంచి తీవ్రమైన వ్యూహాలు నడుస్తుండటంతో పోరు రసవత్తరంగా మారింది.

## కూటమి అరాచక పాలన పట్ల విసుగు చెందిన ప్రజలు... గెలుపు పగ్గాలు వైసీపీకే ఇస్తారు

చేస్తు న్నారని విమర్శించారు. పేదల ఇల్లు, స్థలాలను లాక్కుంటున్నా పోలీస్ వ్యవస్థ ప్రేక్షక పాత్ర పోషిస్తుందని వాపోయాడు. పేదలకు పంపిణీ చేయాల్సిన రేషన్ బియ్యంను ఎమ్మెల్యే అనుచరులు బ్లాక్ మార్కెట్ లో అమ్ముకుంటుంన్నారన్నారు. కూటమి ప్రజాప్రతినిధులు తీరుకు అనంతపురం నగర ప్రజలు విసిగిపోయారని, నగరంలోని ప్రతి డివిజన్లోనూ వైయస్సార్ సీపీ అభ్యర్థులకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని చెప్పారు. అనంతపురం కార్పొరేషన్ ఎన్నికల్లో వైయస్సార్ సీపీ మేయర్ అభ్యర్థి రమేష్ గౌడ్ తో పాటు 62 డివిజన్ లలో పోటీ చేస్తున్న వైయస్సార్ సీపీ కార్పొరేటర్లను గెలిపించాలనే దృఢ నిశ్చయంతో నగర ప్రజలు వున్నారన్నారు.జగన్మోహన్ రెడ్డి కంటే ఎక్కువ సంక్షేమం అందిస్తామంటూ సూపర్ సిక్స్ పథకాలతో అధికారంలోకి వచ్చి సంక్షేమం పథకాలను అమలు చేయకపోగా నిత్యవసర సరుకుల ధరలు అమాంతంగా పెరిగిపోతున్నా ప్రభుత్వం నుండి సహాయక చర్యలు శూన్యమని మండిపడ్డారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సంపంగి రామంజీ నేయులు, నాయకులు చిరంజీవి, గుజ్జల నారాయణ, సంపంగి రవి కుమార్, సర్దార్, తిరుపాలు, శశిధర్ రెడ్డి,విజయ్, మధు,శ్రీరాములు,హుస్సేన్,సాకే రామంజి నేయులు,నాగరాజు,ప్రభాకర్,దివాంజీ రావు, శివ శంకర, నారాయణ స్వామి,వెంకీ,ఆధామ్ తదితరులు పాల్గొన్నారు.

## ధర్మవరం వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో రాజరాజేశ్వరి అలంకరణ







**ధర్మవరం, అక్టోబర్ 19, మనంన్యూస్ :** శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో సోమవారం దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా తొమ్మిదవ రోజు అమ్మవారిని శ్రీ రాజరాజేశ్వరి దేవి అలంకరణలో విశేషంగా అలంకరించి పూజలు నిర్వహించారు.అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు ఆలయానికి తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ ప్రాంగణం భక్తుల సందడితో ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది. శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారికి ప్రత్యేక అలంకరణలు, పూజా కార్యక్రమాలు నిర్వహించడం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది.







## అన్నా నమస్తే.. నన్ను గెలిపించండి.. సైకిల్ గుర్తుకు ఓటేయండి...!

### టీ, కాఫీ హోటళ్ల వద్ద క్రీడాకారులు, చిరు వ్యాపారులను ఆప్యాయంగా పలకరిస్తూ మద్దతు కోరిన కూటమి అభ్యర్థి పరిసే సుధాకర్...



**ధర్మవరం అక్టోబర్ 19 మనం న్యూస్ :** ప్రచారంలో భాగంగా అన్నా నమస్తే.. నన్ను గెలిపించండి.. సైకిల్ గుర్తుకు ఓటేయండి" అంటూ అభివాదం చేస్తూ తనకు మద్దతు ఇవ్వాలని టీ, కాఫీ హోటళ్ల వద్ద క్రీడాకారులు, చిరు వ్యాపారులను కలుసుకుని ఆప్యాయంగా పలకరించారు. ఈ సందర్భంగా ధర్మవరం పట్టణ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని, ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం అందుబాటులో ఉంటానని తెలుగుదేశం చైర్మన్ అభ్యర్థి పరిసే సుధాకర్ తెలిపారు. ధర్మవరం పట్టణ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతానని మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి, తెలుగు దేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు పరిసే సుధాకర్ పేర్కొన్నారు. ధర్మవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి పరిటాల శ్రీరామ్ ఆదేశాల మేరకు ఆయన పట్టణంలో ఎన్నికల ప్రచారాన్ని జోరుగా





కొనసాగించారు.పట్టణంలో మెరుగైన మౌలిక సదుపాయాల కల్పన, ప్రజలకు మెరుగైన సేవలు అందించడం,అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లడంతనలక్ష్యమనిపరిసే సుధాకర్ పేర్కొంటూ ప్రజలతో మమేకమై ప్రచారం నిర్వహించారు. క్రీడాకారులు, చిరు వ్యాపారులను కలుస్తూ వారి అభిప్రాయాలను తెలుసుకుంటూసాగినఆయన ప్రచారంపట్టణంలోరాజకీయసందడిని నెలకొల్పింది.

## ఖాద్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి



**కదిరి అర్బన్ అక్టోబర్ 19 మనంన్యూస్:** పట్టణంలో వెలిసిన శ్రీమత్ ఖాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వి సుజాత సోమవారము విచ్చేశారు. హైకోర్టు న్యాయమూర్తి కు శ్రీమత్ ఖాద్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలోనీ తూర్పు రాజగోపురం వద్ద ఆలయ అధికారులు, ఆలయ అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం హైకోర్టు న్యాయమూర్తి ఆలయంలో ప్రదక్షిణలు చేసి స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి స్వామి వారిని దర్శించుకున్నారు. హైకోర్టు న్యాయమూర్తికి ఆలయ అధికారులు స్వామి వారి దర్శనము అనంతరము స్వామి వారి చిత్ర పట్టము, శేషవస్త్రములతో పాటు స్వామి వారి తీర్థ ప్రసాదములను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు నరసింహా చార్యులు తాసిల్దార్ రెడ్డి శేఖర్ ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఖాద్రి లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో ఎన్నికల పరిశీలకులు

**కదిరి అక్టోబర్ 19 మనంన్యూస్:** పట్టణంలో వెలిసిన శ్రీమత్ ఖాద్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయాన్ని శ్రీ సత్యసాయి జిల్లా స్థానిక సంస్థల పరిశీలకులు పి అరుణ్ బాబు సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయనకు ఆలయ అధికారులు ఆలయ అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం అరుణ్ బాబు ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం ఆలయఅధికారులు ఆలయఅర్చకులు ఆయనకు స్వామి వారి శేష వస్త్రాలు తో పాటు స్వామి వారి చిత్రపటం స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రెడ్డి శేఖర్. ఆలయ ప్రధాన అర్చకులు నరసింహచార్యులు ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ధర్మవరం మున్సిపాలిటీలో నామినేషన్ల స్ర్కూటినీ పూర్తి

▪ 355 నామినేషన్లలో 2 తిరస్కరణ.. 277 ఒరిజినల్ నామినేషన్లు చెల్లుబాటు ▪ చైర్మన్‌కు 19 నామినేషన్లు...



**ధర్మవరం అక్టోబర్ 19 మనంన్యూస్ :** డబల్ ఎంట్రీ నామినేషన్లు,డూప్లికేట్ నామినేషన్లు, ఇతర సాంకేతిక అంశాలను పరిగణనలోకి తీసుకున్న అనంతరం మొత్తం 277 ఒరిజినల్ నామినేషన్లు చెల్లుబాటు అయినట్లు ఎన్నికల సహాయ అధికారి, కమిషనర్ వెంకటరమణయ్య తెలిపారు. అలాగే చైర్‌పర్సన్ పదవికి సంబంధించి దాఖలైన మొత్తం 19 నామినేషన్లూ చెల్లుబాటు అయినట్లు ఆయన వెల్లడించారు. ధర్మవరం పురపాలక సంఘం పరిధిలో ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల పరిశీలన (స్ర్కూటినీ) ప్రక్రియ పూర్తయింది. మొత్తం 355 నామినేషన్లు దాఖలు కాగా,పరిశీలనలో రెండు నామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయి. దీంతో 353 నామి నేషన్లు మిగిలినట్లు అధికారులు వెల్లడించారు. పార్టీల వారీగాపరిశీలిస్తేటీడీపీ నుంచి 122, వైఎస్సార్‌సీపీ నుంచి 104, బీజేపీ నుంచి 48, జనసేన నుంచి 33, సీపీఐ నుంచి 3, బీఎస్పీ నుంచి ఒక నామినేషన్ దాఖలయ్యాయి. అదేవిధంగా 42 నామినేషన్లు స్వతంత్ర అభ్యర్థుల నుంచి వచ్చినట్లు తెలిపారు. డబల్ ఎంట్రీ నామినేషన్లు,డూప్లికేట్ నామినేషన్లు, ఇతర సాంకేతిక అంశాలను పరిగణనలోకి తీసుకున్న అనంతరం మొత్తం 277 ఒరిజినల్ నామినేషన్లు చెల్లుబాటు వివరించారు.



# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం : మధుర జ్ఞాపకాలతో సందడి

**చెన్నేకొత్తపల్లి అక్టోబర్ 19 మనం న్యూస్ :** పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం ఆనందోత్సాహాల మధ్య చెన్నేకొత్తపల్లి మండలం వెల్దుర్తి గ్రామము జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2005 -2006వ సంవత్సరము 10వ తరగతి విద్యను అభ్యసించిన విద్యార్థినీ, విద్యార్థులు ఘనంగా నిర్వహించడం జరిగింది. పాఠశాల రోజులలో జరిగిన చిన్ననాటి స్నేహం, సరదా సంఘటనలు, తరగతి గదుల అనుభవాలు , స్నేహితులతో గడిపిన మధుర క్షణాలను గుర్తు చేసుకున్నారు. పాఠశాల జీవితంలో కలసి చదువుకున్న స్నేహితులంతా ఎన్నో సంవత్సరాల తర్వాత ఒకచోట చేరడం ఆనందాన్ని నింపింది. తమకు విద్యాబుద్ధులు నేర్పి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగడానికి మార్గదర్శనం చేసిన ఉపాధ్యాయుల సేవలను విద్యార్థులు ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఈ సమ్మేళనం పూర్వ విద్యార్థులందరిలో నూతన ఉత్సాహాన్ని నింపడంతో పాటు పాత జ్ఞాపకాలను మరోసారి గుర్తు చేసుకునే మధురమైన అవకాశంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో ఆనాటి ప్రధానోపాధ్యాయులు బాబా ఫక్రుద్దీన్, ఉపాధ్యాయులు చిన్న కృష్ణారెడ్డి, వెంకటేష్, సాయి లీల, హిమబిందు, రమణారెడ్డి, సురేష్, పిఈటి వెంకటేష్, పూర్వ విద్యార్థులు కందుకూరి అమర,నిరంజన్ రెడ్డి మరియు పూర్వ విద్యార్థుల మిత్ర బృందము పాల్గొన్నారు



# ధర్మవరంలో ప్రశాంతంగా నామినేషన్ల పరిశీలన

- వైసీపీ అభ్యర్థులను గంటల తరబడి ఎందుకు ఉంచారు? డీఎస్పీని ప్రశ్నించిన హరీష్ బాబు



**ధర్మవరం అక్టోబర్ 19 మనం న్యూస్ :** మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా గత మూడు రోజులుగా నామినేషన్లు దాఖలు చేసిన చైర్మన్, వార్డు అభ్యర్థుల నామినేషన్ల పరిశీలన ప్రక్రియ ధర్మవరంలో ప్రశాంతంగా కొనసాగిందని ఎన్నికల సహాయ అధికారి, మున్సిపల్ కమిషనర్ వెంకటరమణయ్య తెలిపారు.ధర్మవరం మున్సిపల్ కార్యాలయంతో పాటు బీఎస్ఆర్ పురపాలక ఉన్నత పాఠశాలలో నామినేషన్ల పరిశీలన చేపట్టారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా 144 సెక్షన్ అమలు చేస్తూ, డీఎస్పీ రాజు నేతృత్వంలో పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.పోలీసుల బందోబస్తు మధ్య నామినేషన్ల పరిశీలన ప్రక్రియ ప్రశాంతంగా కొనసాగింది.వైసీపీ అభ్యర్థులను గంటల తరబడి ఉంచడంపై అభ్యంతరం...బీఎస్ఆర్ పురపాలక ఉన్నత పాఠశాలలో కూటమి అభ్యర్థులను త్వరగా పంపిస్తుండగా, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను మాత్రం గంటల తరబడి పరిశీలన కేంద్రంలో ఉంచుతున్నారని కూటమి నాయకులు మంత్రి కార్యాలయ ఇన్‌చార్జి హరీష్ బాబు దృష్టికి తీసుకెళ్లారు.దీంతోనామినేషన్ల పరిశీలన కేంద్రానికి చేరుకున్న హరీష్‌బాబు, ధర్మవరం డీఎస్పీ రాజుతో వాగ్వాదానికి దిగారు. వైసీపీ నాయ కులను గంటల తరబడి పరిశీలన కేంద్రంలో ఎందుకు ఉంచుతున్నారని ప్రశ్నించారు. అభ్యర్థు లను ఆలస్యం చేయకుండా పంపిస్తున్నామని డీఎస్పీ వివరించడంతో వివాదం సద్దుమణిగింది. అందరికీ సమన్యాయం చేయాలి...అనంతరం తెలుగు దేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు, ఆ పార్టీ చైర్మన్ అభ్యర్థి పరిసే సుధాకర్ వార్డు అభ్యర్థులతో కలిసి పరిశీలన కేంద్రంలోకి వెళ్లి, అభ్యర్థులందరికీ సమన్యాయం జరిగేలా చూడాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐలు రెడ్డప్ప, జయనాయక్ తదితరులు పాల్గొన్నారు.



# మండల అభివృద్ధే లక్ష్యం.. కొత్తపల్లి మహేంద్రను భారీ మెజారిటీతో గెలిపించాలి

**టిడీపీ, కూటమి నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలి - ఉద్దేహాల్ మున్నా విజ్ఞప్తి**

**బొమ్మనహాల్, అక్టోబరు 19 మనంన్యూస్ :** మండల పరిషత్ అభివృద్ధి మండలి సభ్యునిగా పోటీ చేయనున్న కొత్తపల్లి మహేంద్రను అత్యధిక మెజారిటీతో గెలిపిం చేందుకు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, కూటమి నాయకులు సమష్టిగా కృషి చేయాలని ఉద్దేహాల్ గ్రామానికి చెందినమున్నా విజ్ఞప్తి చేశారు.గ్రామాల అభివృద్ధిని కాంక్షించే ప్రతి ఒక్కరూ ఐక్యంగా ముందుకు వచ్చి మన అన్నలాంటి మహేంద్ర విజయానికి బాటలు వేయాలనిఆయన కోరారు.మండలంలోని గ్రామాల అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారం, మౌలిక సదుపాయాల మెరుగుదల వంటి అంశా లకు ప్రాధాన్యం ఇచ్చే నాయకత్వం అవసరమని మున్నా అభిప్రాయపడ్డారు. ప్రజలఆకాంక్షలకు అనుగుణంగా పనిచేసే అవకాశం కొత్తపల్లి మహేంద్రకు కల్పించాలని ఓటర్లను కోరారు. గ్రామాల్లో ప్రజలకు అవసరమైన రహదారులు, తాగునీరు, పారిశుధ్యం, ఇతర అభివృద్ధి పనులపై దృష్టి సారించే నాయకుడిని ప్రోత్సహించాలని సూచించారు.ఈ ఎన్నికల్లో పార్టీ శ్రేణుల మధ్య సమన్వయం ఎంతో ముఖ్యమని, ప్రతి గ్రామంలో నాయకులు, కార్యకర్తలు ప్రజలను కలుసుకొని అభ్యర్థిలక్ష్యాలను వివరించాలనిమున్నా పేర్కొన్నారు. వ్యక్తిగత విభేదాలను పక్కనపెట్టి కూటమి నాయ కులంతా ఒకే లక్ష్యంతో ముందుకు సాగాలని, ఇంటింటికీ వెళ్లి ప్రజల మద్దతు కూడగట్టాలని కోరారు."మన గ్రామాలఅభివృద్ధికోసంమనమంతా ఒక్కటవుదాం.. కొత్తపల్లి మహేంద్రకు అండగానిలుద్దాం..భారీ మెజారిటీతో గెలిపించు కుందాం"అని మున్నా అన్నారు. మండల ప్రజల ఆశీస్సులు, ఓటర్ల మద్దతుతో మహేంద్ర విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరుతూ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలకు పాదాభివందనాలు తెలిపారు.



# ప్రత్యేక అలంకరణలో బన్నీ మహంకాళిదేవి...



**భక్తులకు అన్నదాన కార్యక్రమం**

**రాయదుర్గం అక్టోబర్ 19 మనంన్యూస్:** పట్టణంలోని ఓబులాచారి రోడ్డులో గల బన్నీ మహంకాళి అమ్మవారికి సోమవారం భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.పూజ కార్యక్రమంను పురస్కరించుకొని మధ్యాహ్నం 12.30 గంటలకు అమ్మవారికి పూజలు నిర్వహించిన అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆలయానికి వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, గ్రామంలో సుఖసంతోషాలు, సిరిసంపదలు వెల్లివిరియాలని నిర్వాహకులు ఆకాంక్షించారు. భక్తులకు అన్నదానం చేయడం ఎంతో పుణ్యప్రదమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమాన్ని ఆలయ కమిటీ అధ్యక్షుడు, పూజారి శివప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కమిటీ సభ్యులు జకాతి కిష్టా, గోనె సంచుల బాబు, ఫ్రూట్స్ రామ్మూర్తి, ట్రిబుల్ ఆర్ సందీప్, యువకులు మారుతి, సందీప్, సాయి తదితరులు కార్యక్రమంలో పాల్గొని అన్నదాన నిర్వహణలో సహకరించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేశారు. అమ్మవారి సేవలో పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరినీ ఆలయ నిర్వాహకులు అభినందించారు.



# ఎమ్మెల్యే జన్మదిన వేడుకలకు దూరం...

## ఎన్నికల్లో విజయమే లక్ష్యం



**రాయదుర్గం అక్టోబర్ 19 మనంన్యూస్:** శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు స్థానికసంస్థల ఎన్నికల నేపథ్యంలో ఈసారి తన జన్మదిన వేడు కలకు దూరంగా ఉండాలని నిర్ణయించు కున్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమా నులు, శ్రేయోభిలాషులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడానికి రాయదుర్గం పట్టణానికి రావద్దని ఎమ్మెల్యే కార్యాలయం సవినయంగా విజ్ఞప్తి చేసింది.ప్రస్తుతం స్థానిక సంస్థల ఎన్నికలు ఉన్నందున పార్టీ నాయకులు, కార్యకర్తలు తమ తమ గ్రామాలు, మండలాల్లో అందుబాటులో ఉంటూ ఎన్నికల కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరింది. కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేస్తూ, ఎన్నికల పనుల్లో చురుగ్గా పాల్గొనాలని విజ్ఞప్తి చేసింది.పార్టీ శ్రేణులందరూ ఈ విషయాన్ని గమనించి, ఎన్నికల్లో విజయమే ధ్యేయంగా పనిచేయాలని ఎమ్మెల్యే కార్యాలయం కోరింది.

# ఘనంగా మానస దాండియా మహోత్సవం

- ఆనందంగా కోలాట కార్యక్రమం...



**ధర్మవరం, అక్టోబర్ 19, మనంన్యూస్ :** ధర్మవరం పట్టణంలోని సాయి బాబా గార్డెన్స్‌లో మానస నృత్య కళాకేంద్రం ఆధ్వర్యంలో అక్టోబర్ 18న నిర్వహించిన 'మానస దాండియా మహోత్సవం-2కే26' ఘనంగా జరిగింది. ఈ వేడుకల్లో వందలాది మంది పాల్గొని నృత్యాలతో సందడి చేశారు.ముఖ్య అతిథులుగా ప్రముఖ చిత్రకారుడు, రచయిత తేజోమూర్తుల మురళీధర్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు శంకారపు జయశ్రీ, 'రిచ్ కిడ్' చిత్ర కథానాయకుడు బుల్ రెడ్డి, ఆయన బృందం పాల్గొన్నారు. ధర్మవరం పట్టణానికి చెందిన పలువురు యూట్యూబర్లు కూడా హాజరయ్యారు.వేడుకలు విజయవంతంగా జరగడం పట్ల మానస నృత్య కళాకేంద్రం నిర్వాహకురాలు ఆర్. మానస హర్షం వ్యక్తం చేస్తూ, అతిథులకు, సహకరించిన వారికి, పాల్గొన్న వారందరికీ మానస కృతజ్ఞతలు తెలిపారు.

## బుగ్గవారి పెద్దమ్మ ఆలయంలో ఆకట్టుకున్న 'మహిషాసుర మర్దిని' నృత్య నాటకం



**ధర్మవరం అక్టోబర్ 19 మనంన్యూస్ :** దుర్గాష్టమి సందర్భంగా తేరు వీధిలోని బుగ్గవారి పెద్దమ్మ ఆలయంలో శ్రీ లలిత నాట్య కళా నికేతన్ ఆధ్వర్యంలో కూచిపూడి నృత్య ప్రదర్శన నిర్వహించారు. గురువులు బాబు బాలాజీ, కమల బాలాజీ, రామ లాలిత్య శిక్షణలో 20 మంది శిష్యులు ప్రదర్శించిన 'మహిషాసుర మర్దిని' నృత్య నాటకం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది.లాస్య, రోషిత, స్నేహ, తరుణి, ధాత్రి, దేవాంశిత, మానస, తనిష్క, హిమశ్రీ తదితర శిష్యులు అద్భుతంగా ప్రదర్శించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు బుగ్గ ప్రకాష్ బాబు, బుగ్గ నాగరాజు గురువులను, శిష్యులను శాలువాలతో సత్కరించి జ్ఞాపికలు అందజేశారు.

## ఎన్నికల నియమావళిని పాటించండి..

### ప్రశాంతంగా ఎన్నికలు జరిగేలా రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలి



**కూడేరు అక్టోబర్ 19 మనంన్యూస్ :** త్వరలో జరునన్న స్థానికఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికలు ప్రశాంతంగానిర్వహించుకోవాలని ఎన్నికలనియమ నిబంధనలను రాజకీయ పార్టీ అభ్యర్థులుగా పోటీ చేస్తున్నవారు పాటించాలంటూ ఎన్నికల రిటర్నింగ్ అధికారిని ఎస్ షాజియా బేగం రాజకీయ పార్టీ నాయకులకు తెలియజేశారు. మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం రిటర్నింగ్ అధికారి ఎస్ సాజియా బేగంఅధ్యక్షతన ఎంపీడీవో కుళ్లాయి స్వామి. రాజకీయ పార్టీ నేతలతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ, వైయస్సార్ సిపి,బిజెపి జనసేన.సిపిఐ తదితర రాజకీయ పార్టీ నాయకులు సమావేశంలో పాల్గొన్నారు..

## స్థానిక ఎన్నికలపై అఖిలపక్ష సమావేశం



**గుడిబండ, అక్టోబర్ 19 మనంన్యూస్ :** గుడిబండ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం రాబోయే గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ఎంపీడీవో, తహసీల్దార్ ఆధ్వర్యంలో అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులతో ఎన్నికల నిర్వహణ, నామినేషన్ల దాఖలు, అభ్యర్థులు సమర్పించాల్సిన పత్రాలు, ఎన్నికల నియమ నిబంధనలపై అధికారులు చర్చించారు.నామినేషన్ దాఖలు చేసే అభ్యర్థులు అవసరమైన ధ్రువపత్రాలను ముందుగానే సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేలా అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని, ఎన్నికల నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు.ఎన్నికల నిర్వహణలో ఎలాంటిఅవాంఛనీయసంఘటనలు చోటుచేసుకోకుండా నాయకులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# సమన్వయంతో ముందుకు పోదాం..!

- చిలమత్తూరు టీడీపీ విస్తృత స్థాయి సమావేశంలో నాయకులు
- నేడు ఎంపీటీసీ, జడ్పీటీసీ టికెట్లు ఖరారు ?



**చిలమత్తూరు, అక్టోబర్ 19, మనంన్యూస్ :** త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేసి విజయం సాధించాలని చిలమత్తూరు మండల టీడీపీ తీర్మా నించింది. మరవకొత్తపల్లి వద్ద ఉన్న విరాట్ ప్యాలెస్ నందు మండల కన్వీనర్ శ్రీనివాసులు, కోఆర్డినేటర్ రంగారెడ్డి ఆధ్వర్యంలో సోమవారం పార్టీ మండల స్థాయి విశృతస్థాయి సమావేశం నిర్వహించారు. మండలం పరిధిలో త్వరలో జరగనున్న ఎంపీపీ, జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో పోటీ చేసే ఆశావహుల వద్ద నుండి అభ్యర్థిత్వాల అప్లికేషన్ లనుస్వీకరించారు. అర్జీలను ఎమ్మెల్యే కార్యాలయం పరిశీలించి జాబితాలను ఎమ్మెల్యే బాలకృష్ణకు పంపనున్నట్లు వారు చెప్పారు. అంతిమంగా ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ అభ్యర్థులను నిర్ణయిస్తారని తెలిపారు. మరోవైపు రేపటి నుంచి నామినేషన్ల ప్రక్రియ మొదలు కానుండడంతో నేడు పార్టీఅభ్యర్థుల పేర్లు వెల్లడి కానున్నట్లు తెలుస్తోంది. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## టీడీపీ నాయకునీ మృతి పట్ల ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ సంతాపం



**కదిరి అర్బన్ అక్టోబర్ 19 మనంన్యూస్:** కదిరిరూరల్పరిధిలోని ముత్యాల చెరువు పంచాయతీగొల్లలచెరువు టీడీపీ నాయకులు అనిల్ తండ్రి పూల నరసింహులు సోమవారం మరణించిన విషయం తెలుసుకున్న కదిరి నియోజకవర్గ ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ కదిరిలోని వారి నివాసానికి వెళ్లి పార్థివదేహాన్ని సందర్శించి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని, మృతుడి ఆత్మకు శాంతి చేకూరాలని ఆయన ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ తో పాటు టిడిపి నాయకులు నాగూర్ శ్రీనివాస్ రెడ్డి బిజెపి నాయకులు సమీవుల్లా పాల్గొన్నారు.

## నిబంధనలు పాటిస్తూ ప్రశాంతంగా ఎన్నికలకు నిర్వహణ

### రాజకీయ పార్టీల అభ్యర్థులకు సూచించిన ఎంపీడీవో

**తనకల్లు, అక్టోబర్ 19 మనంన్యూస్:** మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం అన్ని రాజకీయ పార్టీల అభ్యర్థులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జరగబోయే ఎన్నికల నిర్వహణకు సంబ ంధించి పాటించాల్సిన జాగ్రత్తలు, అనుసరించాల్సిన నియమ నిబంధనలపై ఎంపీడీవో అవగాహన సోమవారం కల్పించారు.ఎన్నికల ప్రక్రియలో ప్రతి ఒక్కరూ ఎన్నికల నియమావళిని తప్పనిసరిగా పాటించాలని, ఎన్నికల నిర్వ హణకు సంబంధించి అధికారుల సూచనలను అనుసరించాలని తెలిపారు. అన్నిరాజకీయ పార్టీల అభ్యర్థులు పరస్పర సహకారంతో వ్యవహరిస్తూ, ఎన్నికలు ప్రశాంతంగా, సజావుగా జరిగేలా సహకరించాలని కోరారు.



# రాష్టంలో గొడ్డలి పార్టీ అరాచకాలు ఎక్కువైనాయి

- ఎంపీలు అవినాశ్, మిధున్ రెడ్డి నేతృత్వంలో దాడులు
- ఏమీ ఎరుగనట్లు ఈసీకి, గవర్నర్ కి జగన్ ఫిర్యాదు
- గొడ్డలి పార్టీలాగా మేం నామినేషన్లు చింపలేదు... వేయకుండా అడ్డుకోలేదు
- స్థానిక ఎన్నికల్లో జగన్ తన ఓటమిని అంగీకరించలేకనే గొడ్డలి పార్టీ దాడులు, దౌర్జన్యాలకు పాల్పడుతోంది
- జగన్‌రెడ్డిని 2024 ఎన్నికల్లో ప్రజలు 11 సీట్లకు పరిమితం చేసినా కూడా ఆయన మానసిక స్థితి మారకపోవడం దయనీయంగా ఉంది
- అనంతపురము జిల్లా పార్టీ అధ్యక్షుడు, ఏపిఎస్ఆర్‌టిసి జోనల్ ఛైర్మన్ పూల నాగరాజు

**అనంతపురం, కలెక్టరేట్ అక్టోబర్ 19 మనంన్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గొడ్డలి పార్టీ నాయకుల అరాచకాలు ఎక్కువై మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల దాఖలు కార్యక్రమంలో దాడులు చేసి రాష్ట్రంలో శాంతిభద్రతల సమస్య సృష్టించి ఏందో జరుగుతోందని చెప్పడానికి ఈ దాడులు చేశారని అనంతపురము జిల్లా పార్టీ అధ్యక్షుడు, ఏపిఎస్ఆర్‌టిసి రీజినల్ ఛైర్మన్ పూల నాగరాజు తీవ్రంగా మండిపడ్డారు.ఈసందర్భంగా మీడియా తో మాట్లాడుతూ రాష్ట్రంలో గొడ్డలి పార్టీ అరాచకాలు పెచ్చు మీరాయి. స్థానిక ఎన్నికల్లో ఓటమిని అంగీకరించలేకనే గొడ్డలి పార్టీ దాడులు, దౌర్జన్యాలకు పాల్పడుతోంది. కడన, పులివెందుల, రాయచోటి, పుంగనూరు, చిత్తూరు, మదనపల్లిలో గొడ్డలి పార్టీ హింసకు ప్రేరేపిం చింది. దర్శిలో ఏకంగా ఎస్సైపై గొడ్డలి పార్టీ కార్యకర్తలు దాడి దిగడం గొడ్డలి పార్టీ నాయకుల పరాకాష్ట. గత 5 ఏళ్ళు ప్రజాస్వామ్యాన్ని హత్య చేసి జగన్ నేడు ప్రజాస్వామ్యం గురించి మాట్లాడటం సిగ్గుచేటు. నాడు సొంత బాబాయిని చంపి నారాసుర రక్త చరిత్ర అంటూ చంద్రబాబు చేతిలో కత్తి పెట్టిన దుర్మార్గుడు జగన్ రెడ్డి. ప్రజలు ఛీకొట్టినా సిగ్గు లేకుండా మళ్ళీ నారావారి రక్త చరిత్ర అంటూ



అబద్ధాలు మాట్లాడుతున్నారు. మన రాష్ట్ర ప్రజలు జగన్ మాయ మాటలు నమ్మే పరిస్థితి లేరని జగన్‌రెడ్డి గుర్తుంచుకోవాలి. రాష్ట్రంలో స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు జరుగుతున్నాయి.ప్రధానరాజకీయపార్టీలతోపాటు స్వతంత్ర అభ్యర్థులు కూడా స్థానిక ఎన్నికల్లో స్వేచ్ఛగా నామినేషన్ వేశారు. నామినేషన్ల దాఖలు కార్యక్రమాలలో దాడులు చేసిన గొడ్డలి పార్టీ గూండాలపై చట్ట ప్రకారం చర్యలు తప్పవని పూల నాగరాజు ఘాటుగా స్పందించారు.



## ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలి

### - వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు రవికుమార్‌రెడ్డి పిలుపు

**నల్లచెరువు అక్టోబర్ 19 మనం న్యూస్:** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు రవికుమార్‌రెడ్డి పిలుపునిచ్చారు.సోమవారం నల్లచెరువు మేజర్ పంచాయతీతో పాటు తవళం మర్రి, పంతుల చెరువు, మద్దిమడుగు గ్రామాలకు చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలతో తన నివాసంలో సమావేశం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ఎంపీటీసీ అభ్యర్థుల ఎంపికపై గ్రామస్తులు, నాయకులతో చర్చించారు.ఈ సందర్భంగా రవికుమార్‌రెడ్డి మాట్లాడుతూ పార్టీ కోసం ఎన్నో ఏళ్లుగా కష్టపడుతున్న కార్యకర్తలను గుర్తించి, పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు, కదిరి నియోజకవర్గ సమన్వయకర్త బీఎస్ మక్బూల్ అహ్మద్ చొరవతో పార్టీ గుర్తింపు కార్డులు అందిస్తున్నట్లు తెలిపారు. గుర్తింపు కార్డులు కలిగిన కార్యకర్తలకు ప్రమాదవశాత్తు ఏదైనా జరిగితే వారి కుటుంబాలకు పార్టీ తరపున ఆర్థిక పరిహారం అందించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.రాబోయే ఎన్నికల్లో జెడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాల్లో పార్టీ అభ్యర్థుల విజయానికి ప్రతి కార్యకర్త సమష్టిగా కృషి చేయాలని కోరారు.అనంతరం గ్రామ కమిటీ సభ్యులకు పార్టీ గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చెన్నకేశవ స్వామి ఆలయం లో విశేష పూజలు...

కుందుర్పి, అక్టోబర్ 19, (మనం న్యూస్): భక్తులుకు చెన్నకేశవ సతిసమేతిలు పద్మావతి, అలివేలు మంగమ్మ లు మహిషాసుర మర్దిని అలంకరణ రూపంలో చెన్నకేశవ స్వామి,రామాలయంలో దర్శనం ఇచ్చారు. కుందుర్పిలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు 9వ రోజు సోమవారం స్వామి వారికి అర్చకులు,ఆలయ ధర్మకర్త, ఆలూరి, సత్యనారాయణ శాస్త్రి ఆధ్వర్యంలో వేద పండితులు మంత్రోచ్చారణ నడుమ విశేష పూజలు కొనసాగు తున్నాయి. తొలుత కుందుర్పమ్మ దేవతకు మంత్రనామ స్మరణలు చేసారు. కుందుర్పి గ్రామ మాజీ సర్పంచ్,కె ,మారుతేశ్వరి రామామూర్తి నేతృత్వంలో విశేష పూజలు చేపట్టారు. కోదండ రాముడు సమేత సీత, లక్ష్మణ, లక్ష్మి వెంకటేశ్వర స్వామి, భూదేవి శ్రీదేవి లుకు వివిధ రకాల పూలమాలలతో వస్త్రారాలుతో శోభయ మానంగా



అలంకరించారు. స్వామి వారిని భక్తులు భక్తిశ్రద్ధలతో, నియమ నిష్ఠలతో పూజలు జరిపి అమ్మవారి అనుగ్రహం పొందారు.భక్తులుకు తీర్థప్రసాదాలు పంపణి చేసారు. ఈ కార్యక్రమంలో అర్చకులు ప్రవీణ్, ఆలూరి,ఫణిభూషణ్ క్యాసప, కె, రామ్మూర్తి,సీనియర్ జర్నలిస్ట్ బి,కోదండ రాములు, డి, క్రిష్ణ మూర్తి,బాను, భక్తులు పాల్గొన్నారు.





## ఆయుధ పూజతో విజయదశమి వేడుకలు..

### -జిల్లా ప్రజలకు ఎస్పీ దసరా శుభాకాంక్షలు!
### -దుర్గాదేవికి ప్రత్యేక పూజలు.. పోలీసు ఆయుధాలు, వాహనాలకు సంప్రదాయబద్ధంగా పూజలు

**పుట్టపర్తి అక్టోబర్ 19 మనం న్యూస్:** విజయానికి ప్రతీకగా నిలిచే విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్, ఐపీఎస్ జిల్లా ప్రజలకు, మీడియా ప్రతినిధులకు, పోలీసు అధికారులు, సిబ్బందికి దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో సంప్రదాయబద్ధంగా నిర్వహించిన ఆయుధ పూజ కార్యక్రమంలో ఎస్పీ తన సతీమణి ధరణ్యతో కలిసి పాల్గొన్నారు.మొదట దుర్గాదేవి చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎస్పీ దంపతులు.. అనంతరం పోలీసు ఆయుధాగారంలో భద్రపరిచిన విధి నిర్వహణకు ఉపయోగించే వివిధ రకాల ఆయుధాలకు పూజలు చేశారు. పోలీసు శాఖకు చెందిన మోటార్ వాహనాలకు కూడా ప్రత్యేక పూజలు నిర్వహించి, సంప్రదాయబద్ధంగా విజయదశమి వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. విజయదశమి ప్రతి ఒక్కరి జీవితాల్లో



విజయాలు, సుఖసంతోషాలు నింపాలని ఆకాంక్షించారు. జిల్లా ప్రజలందరూ సుఖశాంతులతో, ఆనందోత్సాహాల మధ్య దసరా పండుగను జరుపుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అంకిత సురానా, ఐపీఎస్, ఏవో వేణుగోపాల్, ఏఆర్ డీఎస్పీ శ్రీనివాసులు, ఎస్బీ సీఐ రాఘవన్, ఆర్ఐలు వలి, మహేష్, ఉమామహేశ్వర్ రెడ్డి, ఆర్ఎస్ఐ ప్రదీప్ సింగ్‌తో పాటు పలువురు పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నాయకులకు, ఎంపీటీసీ జడ్పిటిసి, ఎలక్షన్‌పై అవగాహన కార్యక్రమం





### - పంచాయతీ అధికారులు మరియు పోలీస్ సిబ్బంది, ఎస్సై,
### - ఎన్నికల నిబంధనలను ఖచ్చితంగా పాటించాలి

**అమడగూరు అక్టోబర్ 19( మనం న్యూస్ ):** మండల పరిధిలోని ఎంపీటీసీ, జడ్పీటీసి ఎన్నికల నోటిఫికేషన్ నేపథ్యంలో రాజకీయ పార్టీ నాయకులతో సోమవారం మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఇంచార్జ్ ఎంపీడీవో రాజశేఖర్ ఎస్ఐ గోపాలకృష్ణ సీనియర్, అసిస్టెంట్ మల్లికార్జున్ రెడ్డి, ఎలక్షన్ కు సమయం లేనందున నాయకులకు ఎలక్షన్లు ఏ విధంగా నామినేషన్ వేయాలి ఎలక్షన్లు ఎలా పగడ్బందీగా నిర్వహించాలని ఎలక్షన్ వాటికి సంబంధించిన కరపత్రాలు ఎలా రాయాలి వాటికి ఏమేమి కావాలి వాటిపై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులకు ఎన్నికల నియమావళి గురించి వివరించారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రశాంతంగా ఎన్నికల్లో జరుపుకోవాలని మద్యం సేవించి వాహనాలు నడపడం గలటాల పడడం ఇలాంటివి చేయకుండా ప్రశాంతంగా జరుపుకోవాలని అధికారులు సూచించారు ఎస్సై గోపాలకృష్ణ మాట్లాడుతూ, నాయకులు గాని ప్రజలు గాని ఎలక్షన్ ప్రచారం సమయంలో ప్రభుత్వ కార్యాలయాలు కానీ ప్రభుత్వానికి సంబంధించిన వాహనాలను కానీ వాడుకోవడం తగదన్నారు మండల వ్యాప్తంగా 27 ఓటర్లు,పోలీస్ స్టేషన్లు ఉన్నాయని తెలిపారు . పోలింగ్ స్టేషన్ లో అల్లర్లకు పాల్పడితే కేసులు నమోదు చేస్తామని తద్వారా భవిష్యత్తులో ఇబ్బందులు ఎదుర్కొంటారని తెలిపారు. ముందస్తు చర్యల్లో భాగంగా కొందరిని బైండోవర్ చేసామన్నారు. ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏవో మల్లికార్జున్ రెడ్డి,సీనియర్ అసిస్టెంట్ సాయి కృష్ణ కన్వీనర్ గోపాల్ రెడ్డి రాష్ట్ర నాయకులు,కాలే నాయక్ మాజీ కన్వీనర్ ప్రభాకర్ రెడ్డి, నాగేందర్ రెడ్డి, కెవి రమణ, శ్రీనివాసులు, రాజారెడ్డి రామచంద్ర,రఘువీరారెడ్డి బిజెపి నాయకులు మండల అధ్యక్షులు రాంశెట్టి వేమనారాయణ మేకల శ్రీనివాసులు దేశాయి జైచంద్రరెడ్డి సురేందర్ రెడ్డి గంగులప్ప వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.



## గోరంట్లలో అఖిలపక్ష సమావేశం

### -ఎన్నికల నియమావళిపై రాజకీయ పార్టీలకు అధికారుల దిశానిర్దేశం



**గోరంట్ల, అక్టోబర్ 19 మనం న్యూస్:** స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు అధికార యంత్రాంగం సన్నద్ధమవుతోంది. ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీల నాయకులు ఎన్నికల నియమావళిని తప్పనిసరిగా పాటించాలని అధికారులు సూచించారు. గోరంట్ల పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం మండల స్థాయి అఖిలపక్ష రాజకీయ పార్టీల సమావేశం నిర్వహించారు. మండల రిటర్నింగ్ అధికారి ప్రకాష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో ఎంపీడీవో కమల భాయ్, తహసీల్దార్ మధు నాయక్, సీఐ బోయ శేఖర్, ఎస్ఐ లు రామచంద్ర, నిర్మల పాల్గొన్నారు. మండలంలోని వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికల నియమావళి, నామినేషన్ల దాఖలు, ఎన్నికల నిర్వహణకు సంబంధించిన అంశాలపై అధికారులు రాజకీయ పార్టీల నాయకులకు వివరించారు. గోరంట్ల మండలంలో ఒక జెడ్పీటీసీ, 22 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఎన్నికల షెడ్యూల్ ప్రకారం అక్టోబర్ 21 నుంచి 23వ తేదీ వరకు ఉదయం 10:30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు మండల పరిషత్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారికి నామినేషన్లు సమర్పించాల్సి ఉంటుందని వెల్లడించారు. నామినేషన్ల పరిశీలన అక్టోబర్ 24న, ఉపసంహరణ ప్రక్రియ అక్టోబర్ 26న, తుది పోటీ అభ్యర్థుల జాబితా అక్టోబర్ 27న ప్రకటించనున్నట్లు తెలిపారు. ఎన్నికల నిర్వహణ నవంబర్ 3వ తేదీన, ఓట్ల లెక్కింపు నవంబర్ 5వ తేదీన చేపట్టనున్నట్లు రిటర్నింగ్ అధికారి వివరించారు. ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి నిబంధనల ఉల్లంఘనలకు తావులేకుండా రాజకీయ పార్టీల నాయకులు అధికారులకు సహకరించాలని సూచించారు.

## పోలీస్ అధికారుల పనితీరు పై ప్రశంసలు



**గుంతకల్లు, అక్టోబర్ 20 మనం న్యూస్ :** మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల పర్వం ముగిసింది సోమవారం స్క్రూటీ నీతో కూడా ముగిసింది. గత మూడు రోజుల నుంచి నామినేషన్ల పర్వం ప్రశాంతంగా ముగిసిపోవడం శాంతి భద్రతల పరిరక్షణలో డీఎస్పీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వన్ టౌన్ సిఐ శ్రీధర్, సీఐ రమేష్ బాబు, పర్యవేక్షణలో ఎస్సైలు కళ్యాణ్ బాబు, సురేష్ లు పడిన కష్టం అంతా ఇంత కాదు. ఏమాత్రం అవాంఛనీయ సంఘటన జరగకుండా వీరు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా నామినేషన్ల లో అల్లర్లు చెల్లరేగిన విషయం తెలిసిందే కానీ గుంతకల్లు మాత్రం ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగలేదు. దీని కారణం పట్టణ పోలీస్ అధికారుల పనితీరు. సహకరించిన ప్రజలు, వార్డు మెంబర్లు దీంతో గుంతకల్లులో ప్రశాంతంగా నామినేషన్ ముగిసింది.

## విద్యుత్ షాక్‌తో వానరం మృతి..



**కుందుర్పి, అక్టోబర్ 19 మనంన్యూస్:** కుందుర్పిలో సోమవారం ఉదయం 10గంటల సమయంలో స్థానిక శ్రీ లక్ష్మి వెంకటేశ్వర ఆలయం ప్రాంగణంలో కేబుల్ వైరికి విద్యుత్ డ్యామెజ్ తీగలు కలవు.ఈక్రమంలోనే వున్నఫలంగా ఈ విద్యుత్ డ్యామెజ తీగలను తాకిన వానరుడు కోతి విద్యుత్ షాక్ తో అక్కడికే తీగ పైన పడి మృతి చెందిన సంఘటన జరిగింది. ఈ వానురుడు మృతి కారణంగా అనేకవానరులు చుట్టిముట్టి అయొ పాపం విద్యుత్ ప్రమాదంకు గురైందని సంతాపం వ్యక్తం చేశారు. విద్యుత్ అధికారులు నిర్లక్ష్యంతోనే ఈ ఘటన చోటు చేసుకుందని ఆ గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ తీగను తొలత లాగేనాడే ఆ కాలనీ వాసులు అడ్డుకున్నారు. అయిన అధికారులు గల్లి సందులో ఇళ్ళపైన తీగ లాగారు.దిన్ని ఇకనైన తొలగించాలని ఆ శాఖ అధికారులు గ్రామస్తులు,కురుబ,మంజు, రాజప్ప, నరసింహప్పలు ఈరన్నలు , చెప్పిన పట్టించిన దాఖలు లేవుని అవెదన వ్యక్తం చేశారు. ఇలాంటి ప్రమాదం జరగక మునుపే జాగ్రత్తలు చర్యలు తీసుకోనివుంటే ప్రమాదం జరగక వుండేదని ప్రజలు బహిరంగంగా మాట్లాడుతున్నారు.

## గోరంట్ల ఎంపీటీసీ అభ్యర్థులుగా వైఎస్సార్‌సీపీ నేతల ఎంపిక..

**- మండలంలోని పలు స్థానాలకు అభ్యర్థుల ఖరారు.. ఎన్నికల బరిలో పార్టీ శ్రేణులు**



**గోరంట్ల, అక్టోబర్ 19 మనం న్యూస్:** త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో గోరంట్ల మండలంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ అభ్యర్థులను ఖరారు చేసింది. జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్ ఆదేశాల మేరకు, ఆమె భర్త చరణ్ రెడ్డి మండల, స్థానిక పార్టీ నాయకులతో కలిసి అభ్యర్థుల ఎంపికపై చర్చించి పేర్లను ఖరారు చేసినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.మండలంలోని రెడ్డిచెరువుపల్లి ఎంపీటీసీ స్థానానికి వడ్డే ఆనంద్, వడిగేపల్లి స్థానానికి నాగరాజు, మల్లాపల్లి స్థానానికి లక్ష్మీదేవమ్మలను వైఎస్సార్‌సీపీ అభ్యర్థులుగా ఎంపిక చేశారు. అలాగే గడ్డం తండా నుంచి శారదాబాయి, మందలపల్లి నుంచి కృష్ణవేణి, పాలసముద్రం నుంచి మునీశ్వరమ్మలను అభ్యర్థులుగా ఖరారు చేసినట్లు వెల్లడించారు.గోరంట్ల పట్టణ పరిధిలోని ఎంపీటీసీ స్థానాలకు కురుబ సత్యనారాయణ, జొన్నా ఆంజనేయులు, మేదర శంకర, బి. కళావతమ్మ, గొల్ల నరసింహప్పలను వైఎస్సార్‌సీపీ అభ్యర్థులుగా ఎంపిక చేసినట్లు పార్టీ వర్గాలు పేర్కొన్నాయి.పార్టీ అధిష్ఠానం ఆదేశాలు, స్థానిక నాయకుల అభిప్రాయాల మేరకు అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ చేపట్టినట్లు నాయకులు తెలిపారు. రానున్న ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల విజయానికి నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చినట్లు సమాచారం.

## పరిశీలనలో 10 నామినేషన్ల తిరస్కరణ

**- ఐదుగురు అభ్యర్థులకు చెందిన నామినేషన్లు రిజెక్ట్**

**హిందూపురం (మనం న్యూస్) అక్టోబర్ 19:** హిందూపురం మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల పరిశీలన ప్రక్రియ సోమవారం పూర్తయింది. ఎన్నికల నిబంధనల ప్రకారం అధికారులు దాఖలైన నామినేషన్లను పరిశీలించగా, ఐదుగురు అభ్యర్థులకు సంబంధించిన మొత్తం 10 నామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయి.నామినేషన్లు తిరస్కరణకు గురైన అభ్యర్థుల్లో 2వ వార్డు టీడీపీ అభ్యర్థి పి. క్రిష్టప్ప, 4వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి షేక్ తౌసిఫ్ అహ్మద్, 11వ వార్డు వైఎస్సార్‌సీపీ అభ్యర్థి జెడ్.ఎం. షాహీన్, 23వ వార్డు వైఎస్సార్‌సీపీ అభ్యర్థి షాజియా, 45వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి షేక్ సహేరా బాను ఉన్నారు. సంబంధిత ఎన్నికల నిబంధనలకు అనుగుణంగానే నామినేషన్ల పరిశీలన చేపట్టి తిరస్కరణ ప్రక్రియ పూర్తి చేసినట్లు సహాయ ఎన్నికల అధికారి, హిందూపురం మున్సిపల్ కమిషనర్ ప్రకటనలో తెలిపారు.




## చెడుపై మంచి విజయానికి ప్రతీక విజయదశమి..

**–జిల్లా ప్రజల జీవితాల్లో విజయాలు, సుఖసంతోషాలు వెల్లివిరియాలి**

**–జిల్లా ప్రజలకు కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ దసరా శుభాకాంక్షలు**



**పుట్టపర్తి, అక్టోబర్ 19 మనం న్యూస్:** విజయ దశమి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీ సత్యసాయి జిల్లా ప్రజలందరికీ జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ హృదయపూర్వక దసరా శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే విజయదశమి ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త ఆశలు, ఉత్సాహం, విజయాలను నింపాలని ఆకాంక్షించారు. శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఆశీస్సులతో జిల్లా ప్రజలందరూ ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని కోరుకున్నారు. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి పండుగను ఆనందోత్సాహాల మధ్య, శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని విజ్ఞప్తి చేశారు.జిల్లా సమగ్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పాలనా యంత్రాంగం నిరంతరం కృషి చేస్తోందని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజల భాగస్వామ్యం, సహకారంతో శ్రీ సత్యసాయి జిల్లాను అభివృద్ధి పథంలో మరింత ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని తెలిపారు. విజయదశమి ప్రతి ఇంటా సిరిసంపదలు, ప్రతి కుటుంబంలో ఆనందం నింపాలని ఆకాంక్షించారు.

## ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి సమష్టిగా కృషి చేయాలి

**- ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్**



**కదిరి అర్బన్ అక్టోబర్ 19 మనం న్యూస్:** కదిరి నియోజకవర్గం లో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో టిడిపి పార్టీ అభ్యర్థులు గెలుపు కోసం నాయకులు కార్యకర్తలు సమిష్టిగా కలిసి మెలిసి అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ సోమవారం స్థానిక పివిఆర్ ఫంక్షన్ హాల్ నందు టిడిపి కదిరి నియోజకవర్గ సమీక్ష సమావేశంలో తెలిపారు. కదిరి నియోజకవర్గంలోని గాండ్లపెంట నల్ల చెరువు తనకల్లు ఎన్ పి కుంట కదిరి మండలానికి చెందిన జడ్పిటిసి ఎంపీటీసీ అభ్యర్థుల ఎంపిక, అభ్యర్థిత్వాలపై ఆశావహులతో పాటు మండల నాయకులతో ఎమ్మెల్యే సమీక్షించారు. ఈ సమావేశంలో అభ్యర్థుల ఎంపికకు సంబంధించిన అంశాలు, క్షేత్ర స్థాయిలో పార్టీ బలాబలాలు, ఎన్నికల కార్యాచరణపై నాయకులు, ఆశావహులతో చర్చించారు. రాబోయే ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పిలుపునిచ్చారు. అభ్యర్థుల గెలుపు కోసం పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా ముందుకు సాగుతూ ప్రజల్లోకి వెళ్లాలని, కూటమి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని సూచించారు. అభ్యర్థుల విజయానికి ప్రతి నాయకుడు, కార్యకర్త బాధ్యతగా పనిచేసి కూటమి బలోపేతానికి కృషి చేయాలని ఆయన కోరారు.

## జిల్లా పరిషత్‌లో మైనార్టీలకు సముచిత స్థానం కల్పించాలి..

**-గోరంట్ల జడ్పీటీసీ స్థానాన్ని మైనార్టీలకు కేటాయించాలి**

**-టీడీపీ నాయకత్వానికి వినతి**

**- రాజకీయంగా మైనార్టీల ఎదుగుదలకు పార్టీ అండగా నిలవాలి**



**గోరంట్ల, అక్టోబర్ 19 మనం న్యూస్:** జిల్లా పరిషత్‌లో మైనార్టీలకు ప్రాతినిధ్యం కల్పించి, రాజకీయంగా ఎదిగేందుకు అవకాశం ఇవ్వాలని గోరంట్ల మండల మైనార్టీ నాయకులు తెలుగుదేశం పార్టీ నాయకత్వాన్ని కోరారు. ఇందులో భాగంగా గోరంట్ల మండల జడ్పీటీసీ స్థానాన్ని మైనార్టీలకు కేటాయించాలని విజ్ఞప్తి చేస్తూ సోమవారం గోరంట్ల పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరికి వినతిపత్రం అందజేశారు. మండల టీడీపీ మైనార్టీ నాయకుడు మల్లాపల్లి మహమ్మద్ ఆధ్వర్యంలో పలువురు మైనార్టీ నాయకులు పార్టీ కార్యాలయానికి చేరుకుని తమ అభ్యర్థనను పార్టీ నాయకుల దృష్టికి తీసుకెళ్లారు. జడ్పీటీసీ స్థానం ద్వారా జిల్లా పరిషత్‌లో మైనార్టీలకు ప్రాతినిధ్యం లభించేలా పార్టీ అధిష్ఠానం సానుకూల నిర్ణయం తీసుకోవాలని కోరారు.

ఈ సందర్భంగా మైనార్టీ నాయకులు మాట్లాడుతూ.. గోరంట్ల మండలంలో మైనార్టీలు గతం నుంచి తెలుగుదేశం పార్టీకి అండగా నిలుస్తూ పార్టీ బలోపేతానికి తమ వంతు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. పార్టీ అభివృద్ధిలో భాగస్వాములవుతున్న మైనార్టీలకు రాజకీయ అవకాశాలు కల్పించడం ద్వారా వారి నాయకత్వ సామర్థ్యానికి గుర్తింపు లభిస్తుందని అభిప్రాయపడ్డారు. పార్టీ కోసం పనిచేసే మైనార్టీ నాయకులకు తగిన ప్రాధాన్యత ఇచ్చి, జిల్లా పరిషత్‌లో తమ గొంతు వినిపించే అవకాశం కల్పించాలని కోరారు.

రాజకీయాల్లో సామాజిక వర్గాల భాగస్వామ్యం, అన్ని వర్గాలకు సముచిత ప్రాతినిధ్యం ఎంతో ముఖ్యమని పేర్కొంటూ.. గోరంట్ల మండల జడ్పీటీసీ స్థానాన్ని మైనార్టీలకు కేటాయించడం ద్వారా తమ రాజకీయ ఎదుగుదలకు మార్గం సుగమం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తమ విజ్ఞప్తిని పార్టీ నాయకత్వం పరిశీలించి సానుకూల నిర్ణయం తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో అజంతుల్లా, ఉమర్ ఖాన్, నబీ రసూల్, అమానుల్లా, వాటర్ ప్లాంట్ ఖలీమ్, దాదు, షామీర్ భాష, నూర్ మహమ్మద్ తదితర మైనార్టీ నాయకులు పాల్గొన్నారు. వీరు మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరితో పాటు పార్టీ జిల్లా కార్యదర్శి నరేష్, పాలసముద్రం సింగిల్ విండో అధ్యక్షుడు బెల్లాల చంద్ర, మాజీ వైస్ ఎంపీపీ చింతా భాస్కర్ రెడ్డి, మాజీ సర్పంచ్ బాలకృష్ణకు తమ వినతిని తెలియజేశారు.

